తే : 04.02.2020

# ప్రగతి సాధన మదింపు పరీక్ష

## 2019-20

సమయం : 8.45 - 10.00

మదింపు : తెలుగు - 3

గరిష్ఠ మార్కులు : 25 మా

---

1. రామాయణములోని ఒక కాండనుండి ఇచ్చిన కింది వాక్యాలను సంఘటనాక్రమంలో రాయండి. 4 మార్కులు
   - అ) ఓటమినంగీకరించిన పరశురాముడు తక్షణమే మహేంద్ర పర్వతానికి వెళ్ళిపోయాడు.
   - ఆ) ధనుర్విద్యలో ఆరితేరిన రాముని చేయి సోకగానే ఆ ధనుస్సు వంగింది.
   - ఇ) ఒక్క క్షణం రాముడు మౌనముద్రదాల్చాడు
   - ఈ) దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గిమీద గుగ్గిలమైనాడు.

కింది అపరిచిత పద్యాలలో ఒకదానికి భావము రాయుము 4 మార్కులు

2. బ్రతికినన్ని నాళ్ళు ఫలములిచ్చుటె గాదు
చచ్చి గూడ చీల్చి యిచ్చు తనువు
త్యాగభావమునకు తరువులే గురువులు
లలిత సుగుణజాల తెలుగుబాల

(లేదా)

కనకపు సింహాసమున
శునకము గూర్చుండబెట్టి శుభలగ్నమునం
దొనరగ పట్టముగట్టిన
వెనుకటి గుణమేలమాను వినరా సుమతీ

క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానం రాయండి. 3 □ 2 =6

3. కైకేయి పాత్ర స్వభావాన్ని రాయండి.
4. 'మహాత్ములారా! మీరు నన్ను ప్రార్థించడం తగదు ఆజ్ఞాపించండి ' అని శ్రీరాముడు దండకారణ్యములోని మునులతో అన్న మాటలనుబట్టి మీరేమి గ్రహించారు?
5. దశరథుడు విశ్వామిత్రుని వెంట శ్రీరాముణ్ణి పంపడానికి నిరాకరించాడుకదా! అందుకుగల కారణాలేమిటో రాయండి.

క్రింది ప్రశ్నలలో ఒకదానికి 8 లేదా 10 వాక్యాలలో జవాబు రాయండి 4 మార్కులు

6. వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన వృత్తాంతాన్ని వివరించండి? (లేదా)
కబంధుని వృత్తాంతాన్ని వివరించండి?

క్రింది ప్రశ్నలలో ఒకదానికి సృజనాత్మకంగా జవాబివ్వండి 4 మార్కులు

7. 'రైతాంగమే దేశాభివృద్ధికి మూలాధారం' అనే అంశంపై కరపత్రం రూపొందించండి. (లేదా)
'విద్యార్థులు నైతికవిలువలు పాటిస్తే ఉత్తమ లక్షణాలు గలవారిగా రూపొందుతారు'అనే విషయంపై వ్యాసం రాయండి.

కింది వాటికి సూచించిన విధంగా సమాధానాలు రాయండి. 6 □1/2 =3

8. నినున్ జేర్తున్ నీ గృహంబిప్పుడే - ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి మార్చి రాయండి.
9. అనృతమాడుటకంటె మౌనము మేలు -ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి మార్చి రాయండి.
10. పిల్లలు పరీక్షలు బాగా రాస్తున్నారు - ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి.
11. రాధ పాటలు బాగా పాడింది - ఈ వాక్యాన్ని వ్యతిరేకార్థంలో మార్చి రాయండి.
12. రాధ గుడికి వెళ్ళింది. రమ బడికి వెళ్ళింది.- ఈ సామాన్యవాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చి రాయండి.
13. రాజు రేపు తప్పకుండా ఇంటికి వస్తాడు - ఈ నిశ్చయార్థక వాక్యాన్ని సందేహార్థక వాక్యంగా మార్చి రాయండి.